KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
|---|---|---|
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

మంగళవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు : 8



# నేతలపై నిఘానేత్రం..!!

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

గాడి తప్పుతున్న రాజకీయ నేతలపై అధినేత చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్నా అనేక పరిణామాలు ఆయనలో చికాకు తెప్పిస్తున్నాయి. ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా పాలన చేయాలని చూస్తున్న నేపథ్యంలో కొందరు ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యవహార శైలి పార్టీకి చేటు తెచ్చేయలే ఉన్నాయి. ఇలాంటి ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వానికి పార్టీకి చేటు వస్తే ఎంత పెద్ద వ్యక్తి అయినా క్షమించే ప్రసక్తే లేదని సంబంధిత ఎమ్మెల్యేలకు తేల్చి చెప్తున్నారు. భవిష్యత్తులో పార్టీ టికెట్ కూడా ఇవ్వదని కూడా హెచ్చరిక చేస్తున్నారు. ఇదిలా ఉండగా,గత ప్రభుత్వంలో చేసిన కబ్జాలు, సెటిల్మెంట్లపై ఆరా తీస్తూనే, మరోవైపు పార్టీ నేతల ప్రజా సంబంధాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వంలో కొందరు చేసిన అక్రమాల కారణంగానే వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వాటిని గమనంలో ఉంచుకొని వ్యవహరించాలని కూటమినేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇసుకనుండి ప్రతి అంశంలో అవినీతి చోటుచేసుకుందని అలాంటి పరిస్థితి కూటమి ప్రభుత్వంలో ఉండకూడదని కూడా కుండబద్దలు కొట్టి చెపుతున్నారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్, వ్యవస్థలపై వస్తున్న రూమర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నాయని ఇంటిలిజెంట్ ద్వారా ఆయన దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూముల విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది. ఇక్కడ ఏ సమస్య వచ్చినా అవి మళ్ళా రాకుండా పరిష్కరించాల్సిన అవసరం రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. ప్రజల సొమ్మును అప్పనంగా గా చేస్తున్న కొంతమంది అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెవిన్యూ అధికారులు కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని చెప్పినట్లుగా తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ అధికారులు కూడా తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఇంటిలిజెంట్ ద్వారా తెలుసుకున్న సీఎం సంబంధిత వ్యక్తులపై నిఘా పెట్టాలని విజిలెన్స్ అధికారులు ఆదేశించినట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ - మిగతా వార్త 2లో

- ▸▸ నాయకుల కదలికలపై ఇంటెలిజెన్స్
- ▸▸ కబ్జాలు సెటిల్మెంట్లపై ఆరా
- ▸▸ పార్టీకి చేటు చేసే వారిపై కఠిన చర్యలు
- ▸▸ నేతల పనితీరుపై నిరంతర నివేదిక
- ▸▸ నిరంతరం ప్రజల్లో ఉండాలని ఆదేశాలు
- ▸▸ ప్రజాప్రతినిధుల వ్యవహార శైలిపై అధినేత చంద్రబాబు దృష్టి



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

**పల్నాడు,ఏప్రిల్ 13, (మనసులో మాట):** సోమవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎస్పీ కృష్ణారావులు అమరావతి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.అన్నా క్యాంటీన్, హెలీ ప్యాడ్ లను సందర్శించారు. స్థానిక ఆదిత్య కన్వెన్షన్ హాలులో జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.అన్నా క్యాంటీన్ లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరిమిత సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నప్పటికీ అందరికీ సరిపడా తాగునీరు, స్నాక్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.



## సగటు భూగర్భ జల మట్టం 6 మీటర్లకు పెంచాలి

**- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**పల్నాడు,ఏప్రిల్ 13, (మనసులో మాట):** జలధార – జలహారతి పథకం ద్వారా జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 6 మీటర్లకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. 10 రోజుల్లోగా భూగర్భ జలం మట్టం పెంపుదలే లక్ష్యంగా కాల్వల పూడిక తీత, చెరువుల అనుసంధానం, నీటి పథకాల మరమ్మతులు వంటి కార్యక్రమాలకు ప్రతిపాదనలు పంపి అనుమతులు పొందాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి రూ. 2.5 కోట్ల నుంచి రూ. 3.5 కోట్ల వరకూ నిధులను జలధార – జలహారతి కార్యక్రమం కోసం వినియోగించాలన్నారు. నీటి మట్టం కొలతల్లో ప్రామాణికంగా ఉండేందుకు నూతన పీజో మీటర్లను - మిగతా వార్త 2లో

**రాష్ట్ర ప్రభుత్వం**

## ఎలుకల మందులను నిషేధించాలి

**పల్నాడు జిల్లా జెసికి వినతి పత్రం అందజేసిన గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్**



**పల్నాడు, ఏప్రిల్ 13, (మనసులో మాట):** రాష్ట్ర ప్రభుత్వం ఎలుకల ముందును తక్షణమే నిషేధించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహకు గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ వినతిపత్రం సోమవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక భారంతో కొంతమంది ఎలుకల మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మరి కొంతమంది ఆవేశాలకు లోనై బలైపోతున్నారని పేర్కొన్నారు.ఎలుకల పేస్టు, మందు ఎక్కువగా మెడికల్ షాపులలో, చిల్లర దుకాణాలలో వీడిఎస్, రిలయన్స్ మార్టులాంటి పెద్ద పెద్ద సంస్థల్లో విచ్చలవిడిగా దొరుకుతున్నాయని దీంతో శీతల పానీయాల్లో కలుపుకొని బలన్మరణాలకు పాల్పడుతున్నారని జెసికి తెలిపారు. చిన్న.. చిన్న తప్పులు చేసి అవి జీర్ణించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వారి పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎలుకల మందులను నిషేధించి ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా తమరి ద్వారా గా ప్రభుత్వానికి తెలపాలన్నారు. ఈ విషయమై జెసి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి.రాంబాబు నాయక్,హనుమంత ఆచారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## దుర్గి లో రూ 3 లక్షలు నగదు చోరీ

**దుర్గి, ఏప్రిల్ 13, ( మనసులో మాట)** స్కూటర్లో మూడు లక్షలు నగదు ఉంచి బ్యాంకు లోపలికి వెళ్లి తిరిగి వచ్చేలోపే నగదు చోరీకి గురైన సంఘటన సోమవారం మండల కేంద్రమైన దుర్గి లో చోటుచేసుకుంది. స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద మిర్చి వ్యాపారి మేకల బ్రహ్మం స్కూటర్లో మూడు లక్షలు నగదు ఉంచి బ్యాంకులో కి వెళ్లి తిరిగి వచ్చేలోపే స్కూటర్ డిక్కీలో ఉన్న మూడు లక్షల నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులుసీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# నంది వాగు కు పైప్లైన్ ద్వారా నీరు అందించండి



**దాచేపల్లి, ఏప్రిల్ 13( మనసులో మాట)..** రామాపురం దండి వాగుకు కృష్ణా నది నుండి లిఫ్ట్ ఇరిగేషన్ కు పైప్ లైన్ ద్వారా నీళ్లు అందించుటకు నిధులు కేటాయించాలని రైతు సంఘం నాయకులు తెల్లనాకుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 19వ తేదీన వినుకొండలో జరుగు పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలకు జయప్రదం చేయాలని రామాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు పండిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రాబోవు రోజులలో నకిలీ పత్తి విత్తనాలు మిరప విత్తనాలను అరికట్టాలని అన్నారు స్వామినాథ కమిషన్కు సిఫార్సులను అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ గురజాల నియోజకవర్గం కార్యదర్శి మందపాటి రమణారెడ్డి వేముల నర్సిరెడ్డి ఏ శంకర్ రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జటావత్ రమేష్ నాయక్ ను పరామర్శించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల

**రాజుపాలెం ఏప్రిల్ 13( మనసులో మాట)..** రాజుపాలెం మండలం కొత్త బోధనం గ్రామానికి చెందిన జటావత్ రమేష్ నాయక్ గారు ఇటీవల అనారోగ్యానికి గురైనందున వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు , ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి , జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి , బండి కోటి నాగిరెడ్డి , పాశం నరసింహారెడ్డి , రాంపాటి నరసింహారావు ,జడ అశోక్ ,రాంపాటి నరసయ్య , మద్దు నరసింహారావు ,పిల్లల రామయ్య , వట్టె శివ రెడ్డి ,జతవాత్ బ్రహ్మం , మెరిబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సగటు భూగర్భ జల మట్టం

# 6 మీటర్లకు పెంచాలి

- మొదటి పేజీ తరువాయి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటిని సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని కలెక్టర్ చెప్పారు. సాగు, తాగునీటి చెరువులన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నాణ్యమైన పరిశుభ్రత జలాలను ప్రజలకు సరఫరా చేయాలన్నారు. చెరువు కట్టలు, పంట కాల్వల కట్టలన్ని బలోపేతం చేయాలన్నారు. జలాల సంరక్షణలో భాగంగా 100 రోజుల కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విలువైన ప్రతి నీటి చుక్కను భద్రం చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ సొంత ఇంటికి, పొలానికి నీరు కావాల్సి వస్తే మంచి ఆలోచనలతో ఎలా ప్రణాళిక రూపొందించి పని చేస్తారో అదే మాదిరిగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. భూగర్భ జలాలు మూడు నుంచి ఆరు మీటర్ల లోతులో ఉండేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎనిమిది మీటర్లు దిగువకు భూగర్భ జలాలు పడిపోతే సమస్య తీవ్రతగా ఉందని గుర్తించాలన్నారు.జిల్లాలో ఉన్న చెరువులు, వాటి కట్టల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పది రోజులపాటు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనతో పనులు గుర్తించి, స్పష్టమైన నివేదిక ఇవ్వాలన్నారు. ఐదు శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. మే నెల 15వ తేదీన సాగర్ నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన సాగునీటి కాల్వల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. నీరు విడుదల కాగానే రైతులు పంటలు సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జలధార నీటి భద్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# నేతలపై నిఘానేత్రం..!!

- మొదటి పేజీ తరువాయి లేని విధంగా పోలీసు వ్యవస్థ పై ఆరోపణలు

పోలీస్ వ్యవస్థలో అసలు ఏం జరుగుతోంది. సిఐ స్థాయి అధికారులే గతితప్పుతుంటే క్రింది స్థాయి అధికారులు ఎలా ఉంటారు అన్న విషయంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిసింది. వ్యవస్థలోనే సక్రమంగా పనిచేయకపోతే ప్రజలు ప్రభుత్వాన్ని ఎలా నమ్ముతారని ఈ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్టు తెలుస్తోంది. తప్పు చేసిన అధికారులపై శాఖపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లుగా సమాచారం. ఇటీవల పల్నాడులో పోలీస్ వ్యవస్థలో చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. విషయంలో కూటమినేతలు ఎవరైనా మద్దతు పలుకుతున్నారా అన్న విషయాలపై కూడా ఆరా తీస్తున్న సమాచారం. పార్టీ పేరు చెప్పుకొని కొందరు పోలీసు అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించినట్లుగా కూడా ఆయన దృష్టికి వచ్చింది. ఇలాంటి అధికారులపై అప్రమత్తంగా ఉండాలని, ఆరోపణలు వచ్చిన బదిలీ చేయాలని కూడా ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. మాచర్లలో ఏఎస్ఐ చేసిన నిర్వాకం ప్రభుత్వం సిగ్గుపడేలా చేస్తుందని ఈ విషయంలో ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం అందుతుంది.

**కూటమినేతల గుండెల్లో గుబులు..**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలపై పెట్టిన నిఘా తో కూటమినేతల్లో గుబులు రేగుతోంది. వివిధ శాఖలపై తీవ్రంగా అధ్యయనం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు తదనంతరం ఇంటెలిజెన్స్ ద్వారా సేకరించిన వివరాలతో ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నట్లుగా సమాచారం అందుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో విస్తృతంగా నిఘా ఏర్పాటు చేసిన చంద్రబాబు అక్కడి నుంచి నివేదికలు తెప్పించుకున్నట్లుగా సమాచారం. నివేదికల ఆధారంగా ఒక్కొక్కరిని అంతర్గతంగా హెచ్చరికలు చేస్తున్నట్లుగా సమాచారం అందుతుంది. ప్రభుత్వం తమ పని తాను చేసుకుపోతుంది. మీరెందుకు చేయడం లేదు. గతి తప్పుతున్నారు.జాగ్రత్త భవిష్యత్తులో మళ్లీ టిక్కెట్ ఉండదని కూడా హెచ్చరికలు చేస్తున్నారు. పునర్విభజన కారణంగా మరో 88 సీట్లు పెరిగే అవకాశం ఉందని, ఆయా సీట్లతోపాటు, ఇంటిలిజెన్స్ వర్గాల నివేదిక ఆధారంగా ప్రస్తుతం ఉన్న సీట్లు కూడా మారే అవకాశం ఉందని కూడా ఆయన తేల్చి చెప్తున్నారు. వైసిపి అధినేత జగన్ చెప్తున్న మావిగిన్ పై ఎంత హేతుబద్ధమైనదో ప్రజలకు వివరించాలని చంద్రబాబు ఎమ్మెల్యేలకు సూచించినట్లు గా సమాచారం అందుతుంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న చర్యల కారణంగానే అమరావతికి చట్టబద్ధత లభించిందని ప్రజలకు వివరించాలని కూడా ఆయన సూచించినట్లు తెలుస్తోంది. ఏమైనా గతి తప్పితే మాత్రం వ్యక్తినైనా పక్కన పెట్టాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేసినట్టుగా సమాచారం అందుతుంది.

**నేతల పై వస్తున్న ఫిర్యాదులపై సమీక్ష**

రాష్ట్రంలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణామాలను పరిగణలోకి తీసుకున్న చంద్రబాబు సుమారు 30 నియోజకవర్గాల్లో నేతలపై ఫిర్యాదులు అందినట్లుగా తెలుస్తోంది. అక్రమ రేషన్ బియ్యం తరలింపు, మద్యం షాపులు, లైసెన్స్ ధరలు కుమ్మక్కై బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తున్న వైనం పై అనేక ఫిర్యాదులు అందినట్లుగా తెలుస్తోంది.ఆయా నియోజకవర్గాల్లో వీటిని అరికట్టకపోతే తానే స్వయంగా చర్యలు తీసుకుంటానని కూడా హెచ్చరికలు చేసినట్లుగా తెలుస్తోంది. మొత్తం మీద చంద్రబాబు ఎప్పటికప్పుడు నేతలపై నిఘా ఏర్పాటు చేసి వారికి సంబంధించిన సమాచారాన్ని తెప్పించుకుంటున్నట్లుగా తెలుస్తోంది. నేతలు తస్మాత్ జాగ్రత్త.



### రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారి

# దశమ వార్షికోత్సవ వేడుకలు

**పల్నాడు, ఏప్రిల్ 13, (మనసులో మాట):** సోమవారం ఉదయం నరసరావుపేట పట్టణంలో ఎస్ ఎస్ ఎన్ కాలేజీ ఆడిటోరియం నందు రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ దశమ వార్షికోత్సవ వేడుకలు ప్రముఖుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము, నాగసరపు సుబ్బరాయగుప్త, కపలవాయి విజయ్ కుమార్, బత్తుల మురళి, పూనూరి కృష్ణకుమారి, ఆత్మీయ అతిధులుగా చేగు వెంకటేశ్వర రావు, వనమా సాంబశివరావు,తాళ్లూరి సత్యనారాయణ, గట్టుపల్లి సత్యనారాయణ, రంగిశెట్టి రామకృష్ణ, మన్నవ షరీఫ్, అయినవోలు సాంబశివరావు, కనుమూరి రాజ్యలక్ష్మి, మానుకొండ జాహ్నవి, మడక శివప్రసాద్, బాదుగన్నుల శ్రీనివాసరావు, పల్లకి కృష్ణ సౌజన్య, పిడతల రమాదేవి, వంకాయలపాటి రవి కుమార్, సలాం, పాండు, మొగిలి లక్ష్మి, డోగి పర్తివిజయ్ కుమార్ గుప్తా తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. సుమారు 75 మందికి సేవ పురస్కారాలు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కృష్ణకుమారి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడుతూ వారి కోరిక మేరకు త్వరలో వారి ఆశ్రమానికి ఉచితంగా శాశ్వత భూమి ఏర్పాటు చేస్తానని తెలియజేసినారు. అనేకమంది వక్తలు వారి సేవలను గుర్తు చేస్తూ, ఆశ్రమానికి కావలసిన వసతులను ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు.

### ఫైర్ క్రకర్స్ లైసెన్సు దారులు తో

# సమీక్షా సమావేశం

### నిర్వహించిన డిప్యూటీ కలెక్టర్ సంజనా సింహ

**నరసరావుపేట ఏప్రిల్ 13( మనసులో మాట)..** ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫైర్ క్రకర్స్ మరియు అమ్మకం దారులు తప్పనిసరిగా తమ లైసెన్సుల ను తీసుకోవాలని సూచించారు. లేని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే రెన్యువల్ అయి పోయిన వారు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ వేసవి కాలంలో షాపు నిర్వాహకులు,క్రాకర్స్ నిర్వాహకులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## మంగళగిరి జాతీయ రహదారిపై టెన్షన్ టెన్షన్..

**మంగళగిరి, ఏప్రిల్ 13 (మనసులో మాట)..** బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ చేపట్టని ఆమరణ దీక్షాప్రాంగణం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. గత 3రోజులుగా రామచంద్రయాదవ్ దీక్షచేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో పాటు రామచంద్రయాదవ్ ఆరోగ్యం క్షీణిస్తున్న క్రమంలో కార్యకర్తలు పలు బీసీ నేతలు హైవే పై నిరసన తెలిపారు. నేషనల్ హైవే పై వాహనాలు నిలుపుదల చేసి.. అక్కడ పడిఉన్న చెట్లకు నిప్పు పెట్టారు. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.